

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.157	228	259
సూర్యాపేట	రూ.160	230	260
నల్లగొండ	రూ.160	230	260

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.0 । కనిష్ఠం 20.0



సభలో మాట్లాడుతున్న గోవా రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్

దేశానికి మోదీయే గ్యారంటీ

- డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ వికసిస్తుంది
- అహంకారం, కుటుంబ పాలనతో బీఆర్‌ఎస్‌కు ప్రజల చరమగీతం
- గోవా రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్
- యాదాద్రి జిల్లా కేంద్రంలో విజయ సంకల్ప యాత్ర ప్రారంభం

భువనగిరి రూరల్, ఫిబ్రవరి 20: డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ వికసిస్తుందని.. దేశానికి ప్రధాని మోదీయే పెద్ద గ్యారంటీ అని గోవా రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలో బీజేపీ విజయ సంకల్ప బస్సు యాత్రను ప్రారంభించారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలోనే 5వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 3వ స్థానానికి చేరుకునే విధంగా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చేపడుతూ సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్ దిశగా ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. దేశంలో 25కోట్ల పేదలను ఆర్థికంగా పరిపుష్టి చేసేందుకు, 50కోట్ల మందికి జన్‌ధన్ ఖాతాలను తెరిచారన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ల కాలంలో ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి జేబులు నింపుకున్నాడన్నారు. అహంకారం, కుటుంబ పాలనను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజలు కసితో తీర్పు ఇచ్చారని, అయితే అమలుకు సాధ్యంకాని ఝూటా గ్యారంటీలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ఆ హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందన్నారు. 5 శతాబ్దాల దేశ ప్రజలకు అయోధ్య రామ మందిర కలను సాకారం చేసిన ఘనత నరేంద్రమోదీదేనన్నారు. తెలంగాణలో మొత్తం 17ఎంపీ స్థానాల్లో బీజేపీకి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కళాకారుల ధూంధాం ఆటాపాటలు సభికులను ఆకట్టుకున్నాయి. సభకు అధ్యక్షతన వహించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ గోవా రాష్ట్ర సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్, నాయకులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, నర్ల నర్సింగ్‌రావు, పడాల శ్రీనివాస్, చందా మహేందర్, పడమటి జగన్మోహన్‌రెడ్డి, కర్నాటి ధనుంజయ్య, మాయ దశరథ, చింతల రాంచంద్రారెడ్డి,పాపారావు, ఉమాశంకర్, రత్నపురం బలరాం, ఊదరి సతీష్, బందారపు లింగస్వామి,నీలం రమేష్, పట్నం శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం గోవా సీఎం ప్రచార బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ బస్సు యాత్ర యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి బయలుదేరి, రాత్రి గుట్టలో బస చేసింది.



బస్సు యాత్రను ప్రారంభిస్తున్న గోవా రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్

నేడు ఆలేరుకు యాత్ర

బస్సు యాత్ర బుధవారం ఆలేరు, ఆత్మకూరు(ఎం), మోత్కూరు మండలాల్లో కొనసాగనుంది. 22న రామన్నపేట, చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో యాత్ర కొనసాగి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోకి అడుగుపెడుతుంది.



భువనగిరి నుంచి బయలుదేరిన బస్సు యాత్ర

కేసీఆర్ పదేళ్లకే కనుమరుగయ్యాడు : మాజీ మంత్రి, బీజేపీ జాతీయ నేత ఈటెల



తెలంగాణ జాతిపిత అని విర్రవీగి అవకాశవాద రాజకీయాలు, ఇనుప కంచెలు ఏర్పాటు చేసుకొని రాచరిక పాలన కొనసాగించిన కేసీఆర్ పదేళ్లకే కనుమరుగయ్యారని, భవిష్యత్‌లో ఆ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఎద్దేవా చేశారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీని పదేపదే ద్వేషించి మోదీ శకం ముగిసిందని ప్రగల్భాలు పలికిన కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కేసీఆర్ తమ, తమ కుటుంబాల బాగు కోరుకుంటే మోదీ 140కోట్ల ప్రజల బాగు కోరుకున్నాడని, దేశంలో మొత్తం 400 ఎంపీ సీట్లు గెలవడం ఖాయమన్నారు. గల్ఫ్ దేశంలో కూడా హిందూ ఆలయాలను ప్రారంభించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ ఉద్యమంలో భువనగిరి ప్రాంత ప్రజలు కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి శూన్యం : బూర నర్సయ్యగౌడ్



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రాభివృద్ధి శూన్యమని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బీజేపీకి ఓటేస్తే నిండు నీటి కుండలు, లంకె బిందెల్లా తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలోని కేంద్ర మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. రైతుబంధు, ఆరు గ్యారంటీలకు సంబంధించి సంక్షేమ పథకాలకు నిధుల్లేక, రోజుకో అబద్ధాల కాలం వెళ్లదీస్తున్నారని ఆరు నెలల తర్వాత ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

బీజేపీతో పొత్తు అంటూ బీఆర్‌ఎస్ కొత్త డ్రామా: కాసం వెంకటేశ్వర్లు



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు ఉంటుందని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కొత్త డ్రామాకు తెరలేపాడని, బీజేపీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధి నరేంద్రమోదీతోనే సాధ్యమని బీఆర్‌ఎస్ ప్రభుత్వం దోచుకున్న అవినీతి డబ్బులను కక్కిస్తామన్నారు. రాష్ట్రనేత డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే నరేంద్రమోదీ ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా పేరొందారన్నారు. జిల్లాలో ఎయిమ్స్, ఎంఎంటీఎస్, కేంద్రీయ విద్యాలయం, తదితర పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదించాలన్నారు.



తీగలాగితే.. డొంక కదులుతోంది

జిల్లా పశుసంవర్ధశాఖకు చెందిన అధికారి కొన్ని నెలల క్రితం ఓ ఫైల్ క్లియరెన్స్‌కు వెళ్లగా ఓ ఉన్నతాధికారి నేరుగా గొర్రెల యూనిట్ల కొనుగోళ్లలో అక్రమాల గురించి ప్రశ్నించడంతో ఖంగుతిన్నాడు. నిబంధనల మేరకు ఒక్కో గొర్రెల రైతుల నుంచి 10 నుంచి 12 యూనిట్ల గొర్రెలు మాత్రమే కొనుగోలు చేయాలి. ఒకరిద్దరు మధ్యవర్తుల నుంచి ఎందుకు పెద్ద మొత్తంలో యూనిట్లు కొనుగోలు చేశారని ప్రశ్నించడంతో సదరు అధికారి నీళ్లు నమిలినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నందున మరోమారు కలెక్టరేట్‌కు రావొద్దంటూ ఆ ఉన్నతాధికారి చెప్పడంతో పశుసంవర్ధకశాఖ అధికారి అటువైపు వెళ్లడమే బంద్ చేసినట్టు వినికిడి.

- నల్లగొండ

- ఏపీలోని అనంతపురం, ప్రకాశం జిల్లాల నుంచి అత్యధికంగా కొనుగోళ్లు
- గొర్రెల సేకరణలో మూడు శాఖల అధికారులు
- ఫైల్ క్లియరెన్స్ కోసం సంబంధిత శాఖ ముమ్మర యత్నాలు

పశుసంవర్ధక శాఖలో జరిగిన అక్రమాలు, అవినీతిపై తీగ లాగితే డొంక కదులుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాకు చెందిన ఓ దళారీ నుంచి జిల్లా అధికారులు పెద్ద మొత్తంలో గొర్రెల యూనిట్లు కొనుగోలు చేసినట్టు తెలిసింది. గత కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ వద్దకు సదరు గొర్రెల యూనిట్ల కొనుగోలు బిల్లుల చెల్లింపు ఫైల్ వెళ్లగా, ఆయనకు అనుమానం రావడంతో దాన్ని పక్కన పెట్టారు. అయితే పశుసంవర్ధక శాఖలో ఓ అధికారితో పాటు కొందరు ఉద్యోగులు పదేపదే ఆ ఫైల్‌ను క్లియర్ చేయించుకోవడం కోసం ఉత్సాహం చూపించడంతో నాటి కలెక్టర్ ఒకానొక దశలో ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. పూర్తి స్థాయిలో ఫైల్‌ను పరిశీలిస్తానని, తొందర పడవద్దని, అక్రమాలు జరిగినట్టు పరిశీలనలో తేలితే ఫైల్‌ను నిలిపి వేస్తానని ఆయన స్పష్టం చేసినట్టు సంబంధిత శాఖలో చర్చ నడుస్తోంది. అయితే కలెక్టర్ బదిలీ అయిన తరువాత కలెక్టర్ హరిచందన బాధ్యతలు స్వీకరించిన అనంతరం కూడా ఈ ఫైల్‌ను పరిశీలించాలని ఆమెను కోరగా, ఆమె సైతం గొర్రెల యూనిట్ల కొనుగోళ్లలో పొరపాట్లు ఉన్నట్టు గ్రహించి ఫైల్ క్లియరెన్స్‌కు తిరస్కరించినట్టు సమాచారం.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రస్థాయి నుంచి..

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పిన కొందరు జిల్లా స్థాయిలో అధికారులను గుప్పిట పెట్టుకొని గొర్రెల యూనిట్ల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడినట్టు సమాచారం. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఏసీబీ దర్యాప్తును ముమ్మరం చేసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఏసీబీ కార్యాలయానికి గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన గొర్రెల రైతులను పిలిచి విచారించారు. వారు తమకు రావాల్సిన బిల్లుల గురించి ఏసీబీకి తెలియజేసినట్టు సమాచారం. కాగ్ నివేదికతో పాటు ఏసీబీ అధికారులు విచారణలో సేకరించిన సమాచారం మేరకు నల్లగొండ జిల్లాలో జరిగిన అక్రమాలపై విచారణను వేగవంతం చేసే అవకాశం ఉంది. 1,066 యూనిట్లకు సంబంధించి ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి దళారుల వద్ద పెద్ద మొత్తంలోఓ యూనిట్లు కొనుగోలు చేశారా? లేదా రైతుల నుంచి సేకరించారా అనేది తెలుసుకోనున్నారు. ఏపీలోని అనంతపురం జిల్లాకు చెందిన ఓ మధ్య దళారీ నుంచి 400యూనిట్ల గొర్రెలను కొనుగోలు చేశారన్నా ఆరోపణలు ఉన్నాయి. ఒక యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఉంటుంది. అయితే అన్ని యూనిట్ల గొర్రెలు ఒకే రైతు వద్ద ఉండే ప్రసక్తి లేదు. కేవలం దళారుల నుంచే గొర్రెలు కొనుగోలు చేశారన్న అనుమానాలు బలపడుతున్నాయి.

ఐదుగురు దళారుల నుంచి 832 యూనిట్లు?

జిల్లా పశుసంవర్ధక అధికారులు సుమారు 1,066 యూనిట్ల గొర్రెలు కొనుగోలు చేశారు. అయితే ఐదుగురు దళారుల నుంచి 832 యూనిట్లు కొనుగోలు చేసినట్లు తెలిసింది. అనంతపురం, ప్రకాశం జిల్లాలతో పాటు ఏపీలోని మరో జిల్లా నుంచి వీటిని సేకరించారు. జీవో 52 ప్రకారం ఒక్కో రైతు నుంచి 10 నుంచి 12 యూనిట్లు మాత్రమే కొనుగోలు చేయాలి. కాని ఒక వ్యక్తి నుంచి 198యూనిట్లు, మరొకరి నుంచి 185 యూనిట్లు, ఇంకొకరి నుంచి 168యూనిట్లు సేకరించారు. అదేవిధంగా మరోకరి నుంచి 150యూనిట్లు, ఇంకొకరి నుంచి 131 యూనిట్లు సేకరించినట్లు తెలిసింది. ఈ ఐదుగురికే సుమారు రూ.12కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉంది. నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు జరిగినందున బిల్లులు చెల్లించడం కష్టతరమని తెలుస్తోంది. ఈ గొర్రెల కొనుగోలులో మూడు శాఖలకు చెందిన అధికారులు కీలకపాత్ర పోషించారు. అసలు కొనుగోళ్లు జరిగాయా? కొనుగోలు చేస్తే లబ్ధిదారులు ఎవరు? అనేది ఏసీబీ విచారణలో తేలే అవకాశం ఉంది.

ఆ బిల్లులు చెల్లిస్తే సమస్యే..

గొర్రెల యూనిట్లను అక్రమంగా సేకరించి దళారులకు ప్రయోజనం చేకూర్చినందున బిల్లుల చెల్లింపు ఫైల్ నిలిచింది. ఈ బిల్లులు చెల్లిస్తే పశుసంవర్ధకశాఖలో ఓ అధికారితో పాటు మరొకరు, ఇద్దరు ఉద్యోగులు కూడా చిక్కుల్లో పడతారని తెలుస్తోంది. బిల్లుల చెల్లింపు విషయంలో సమస్యలు వస్తాయని సీనియర్ అధికారులు సైతం గొర్రెల యూనిట్ల స్కీంకు, ఆ ఫైల్‌కు దూరంగా జరిగినట్టు సమాచారం. ఏ అధికారైతే యూనిట్లు కొనుగోలు చేశారో ఆయనే దీనికి బాధ్యత వహించాలని, తమకు తలనొప్పి ఎందుకని కొందరు అధికారులు భావించి పక్కకు తప్పుకుంటున్నట్టు వినికిడి. దళారులు బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్టు సమాచారం. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్ర స్థాయిలోని ప్రజాప్రతినిధులతో పాటు ఓ అధికారి సైతం ఈ విషయంలో జోక్యం చేసుకుని బిల్లులు చెల్లించేలా చూడాలని జిల్లా స్థాయిలో ఓ అధికారికి ఆదేశా లు జారీ చేయడంతో, ఆయన అంగీకరించినప్పటికీ ప్రభుత్వం మారడం, ఇంతలో అక్రమాలు బయటకు రావడంతో కథ అడ్డం తిరిగింది. దీంతో ఈ అక్రమాల బాగోతం నుంచి ఎలా బయటపడాలనే ఆలోచనలో ఓ అధికారితో పాటు మరో ఇద్దరు ఉద్యోగులు ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఓ సీనియర్ అధికారితో పాటు సెక్షన్ ఉద్యోగి సెలవుల్లో ఉన్న సమయంలో జిల్లాలో పనిచే స్తూ వివాదస్పద నిర్ణయాలు తీసుకున్న అధికారేఈ అక్రమ గొర్రెల యూనిట్ల కొనుగోళ్లలో ఉన్నట్లు సమాచారం.

కలెక్టర్ వద్ద ఫైల్ పరిశీలనలో ఉంది

గొర్రెల యూనిట్ల కొనుగోళ్ల బిల్లుల చెల్లింపునకు సంబంధించిన ఫైల్ కలెక్టర్ వద్ద పరిశీలనలో ఉంది. నేను జిల్లా అధికారిగా కొత్తగా వచ్చినందున ఆ ఫైల్‌ను పూర్తిగా పరిశీలించలేదు. ఏపీలోని అనంతపురం జిల్లాకు చెందిన వ్యక్తి నుంచి పెద్ద మొత్తంలో యూనిట్లను కొనుగోలు చేశారనే విషయంలో నా వద్ద సమాచారం లేదు. ఏమైనా గతంలో పొరపాటు జరిగితే కలెక్టర్ పరిశీలనలో బయటపడుతుంది. యూనిట్ల కొనుగోలులో నా జోక్యం లేదు. గతంలో పనిచేసిన అధికారులే కొనుగోలు చేశారు. బిల్లుల చెల్లింపు యూనిట్ల వారీగా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఉంటుంది.

- ఎంవీ.సుబ్బారావు, పశుసంవర్ధకశాఖ జేడీ

పరిహారం, ఉద్యోగం ఇవ్వాలి

ప్రశాంతంగా 'వైటీపీఎస్' ప్రజాభిప్రాయ సేకరణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

దామరచర్ల, ఫిబ్రవరి 20: యదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) నిర్మాణానికి సహకరించిన తమకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయి పరిహారం, ఉద్యోగం తక్షణమే ఇ వ్వాలని బాధిత రైతులు అధికారులకు మొరపెట్టుకున్నారు. వీర్లపాలెంలో టీఎస్ జెన్‌కో నిర్మిస్తున్న వైటీపీఎస్ వద్ద మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ రెండోసారి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ రిజ్వీ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ దాసరి హరిచందన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు తమ గోడు వెళ్లబోశారు. తప్పనిసరి పరిస్థితుల్లో భూములు, ఇళ్లు కోల్పోయి ఏళ్లు గడుస్తున్నా నేటికీ ఉద్యోగాలు కల్పించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పరిహారం తక్కువ ఇచ్చారని, తాము నష్టపోయినా రాష్ట్రంలో వెలుగులు చూస్తామనే ఉద్దేశ్యంతో భూములు అప్పగించామన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు వెల్లడించిన అభిప్రాయాలు ఇలా ఉన్నాయి..

అర్హులకు న్యాయం చేయాలి



గతంలో పరిశ్రమకు సేకరించిన భూములపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలి. పరిహారంలో పలు అక్రమాలు చోటుచేసుకున్నాయి. అనర్హులపై చర్యలు తీసుకోని అర్హులకు న్యాయం చేయాలి. పరిశ్రమలో 75శాతం స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలి. పరిశ్రమ పరిధి గ్రామాల్లో గతంలో అభివృద్ధిపై అశ్రద్ధ జరిగింది. 2014 నుంచి బాధిత గ్రామాలకు సీఎస్ఆర్ నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారు. పరిశ్రమ ప్రారంభోత్సవానికి ముందే స్థానికులను ఉద్యోగాల్లోకి తీసుకోవాలి. పరిహారం అందని రైతులతో త్వరలో సమావేశం ఏర్పాటుకు కృషి చేస్తా. పరిశ్రమకు పూర్తిగా సహకరిస్తా.

- బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే

కరోనాతో పనుల్లో జాప్యం

పరిశ్రమ పనుల్లో జాప్యానికి కరోనా కారణం. రెండు సందర్భాల్లో నెలల పాటు 10వేల మంది కార్మికులు వారి స్వస్థలాలకు వెళ్లడంతో పనుల్లో ఆలస్యం జరిగింది. పరిశ్రమకు వినియోగించిన నీటిని తిరిగి పరిశ్రమకే వాడుతాం. చుక్క నీటిని సైతం దిగువకు వదిలేది లేదు. ఫ్లైయాష్‌ను ట్యాంకర్ల ద్వారా సురక్షితంగా తరలిస్తాం. పరిశ్రమ నిర్మాణంలో వినియోగిస్తున్న యంత్రాలు బీహెచ్ఈఎల్ ఆధ్వర్యంలో తయారవుతున్నవే. గ్రీనరీ అభివృద్ధిపై దృష్టి సారించాం.

- అజయ్, జెన్‌కో డైరెక్టర్

ఇంతమంది పోలీసులు అవసరం లేదు



ఇంతమంది పోలీసులతో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాల్సిన అవసరం లేదు. గతంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో చాలా మంది పోలీసులను నేనే వెనక్కి పంపా. గతంలో పరిశ్రమ ఏర్పాటుపై అపోహలు సృష్టించినా, ప్రశాంత వాతావరణంలో భూసేకరణ పూర్తి చేశాం. కొందరు కావాలనే పరిశ్రమపై కేసు వేశారు. పరిశ్రమ ఏర్పాటుకు పార్టీలకు అతీతంగా ఆమోదం తెలపాలి. భూములు కోల్పోయిన వారికి తక్షణమే ఉద్యోగాలు కల్పించాలి. భూములు కోల్పోయిన బాధితుల సమస్యల పరిష్కారానికి అందరం కలిసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్దాం.

- నల్లమోతు భాస్కర్‌రావు, మాజీ ఎమ్మెల్యే

రక్షణ చేపట్టకపోతే ప్రమాదం



పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాల నుంచి కాపాడేందుకు పూర్తి స్థాయి రక్షణ చర్యలు చేపట్టకపోతే ఈ ప్రాంత ప్రజలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. పరిశ్రమ నుంచి వెలువడే ఫ్లైయాష్‌ను స్థానిక సిమెంట్, ఇతర పరిశ్రమలకు తరలించేందుకు ఏ విధమైన రక్షణ చర్యలు తీసుకోనున్నారో తెలిపాలి. ఇప్పటికే ఇక్కడి డక్కన్ క్రోమైట్ పరిశ్రమ వ్యర్థాలతో రైతులు, పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- హరీందర్, మానవ హక్కుల వేదిక నాయకుడు

వేలకోట్ల ప్రజాధనం వృథా



పరిశ్రమ నిర్మాణంలోజరిగిన జాప్యంతో వేల కోట్ల ప్రజాధనం వృథా అయింది. పెరిగిన వ్యయంతో పేద ప్రజలపై భారం పడనుంది. పరిశ్రమ నిర్మాణం పూర్తి కావొస్తున్నా గ్రీనరీ ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. పరిశ్రమ చుట్టూ 10కిలోమీటర్ల పరిధిలో వరి, పత్తి, మిర్చి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యంతో పంటలకు నష్టం జరుగుతుంది. దిగుబడి తగ్గిన రైతులకు ఎవరు పరిహారం చెల్లిస్తారో స్పష్టం చేయాలి. పరిశ్రమ నుంచి వెలువడే దుమ్ము,ధూళితో ప్రజలు అనారోగ్యం పాలవుతారు. వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలిపాలి. బాధిత గ్రామాల పరిధిలోకి మరికొన్ని గ్రామాలను చేర్చాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గతంలో తక్కువ పరిహారం చెల్లించారు. దీన్ని పెంచాలి. రైతులకు న్యాయం చేసి ఉద్యోగాలు కల్పించాలి.

- జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

ఆర్థికస్థితి మెరుగుదలకు విద్య దోహదం

ప్రధాని నరేంద్ర మోదీ



అభివృద్ధి పనులపై మాట్లాడుతున్న ప్రధాని మోదీ

నల్లగొండ, ఫిబ్రవరి 20: మహిళల ఆర్థిక స్థితి మెరుగుదలకు విద్య దోహదం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ పథకం కింద ఎంజీయూకు రూ.20కోట్లు నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో మంగళవారం ప్రధాని వర్చువల్‌గా ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలకు రూ.12,926 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధుల ద్వారా యూనివర్సిటీల్లో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. యూనివర్సిటీ వీసీ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అల్వాల రవి, బోయపల్లి కృష్ణారెడ్డి, శ్రీలక్ష్మి, అరుణప్రియ, ప్రేమ్‌సాగర్, మద్దిలేటి సురేష్‌రెడ్డి, ప్రశాంతి, మిర్యాల రమేష్, దోమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనకు అసెంబ్లీ తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 20: బీసీ కులగణన అనేది చిరకాల ఆకాంక్ష అని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సం ఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమగ్ర కులగణనకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యావాదాలు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బీసీల రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలన్నారు. తమకు ఏ రాజకీయపార్టీతో సంబంధం లేదన్నారు. తమ హక్కులు, ఆకాంక్షలను గౌరవించే వారికి అండగా ఉంటామని, అన్యాయం చేసేవారిని రాజకీయంగా పాతరేస్తామన్నారు. కులగణన విషయంలో కొందరు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారని, చట్టంపేరుతో కోర్టుకు వెళ్లి దీన్ని అడ్డుకునే కుట్ర జరుగుతోందన్నారు. త్వరలో బీసీ సంఘాలకు చెందిన 10వేల మంది ప్రతినిధులతో హైదరాబాద్‌లో సభ నిర్వహించి కులగణనపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, నేలపట్ల సత్యనారాయణ, కాసోజు విశ్వనాధం, కేశబోయిన శంకర్ ముదిరాజ్, కాశయ్యగౌడ్, శికలంభట్ల భజరంగ్‌ప్రసాద్, పాల్గొన్నారు.

పథకాల గ్రౌండింగ్ పూర్తిచేయాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 20: బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న అన్ని పథకాల యూనిట్ల గ్రౌండింగ్‌ను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్‌లు ప్రతీ నెల ప్రభుత్వశాఖల సహకారంతో కనీసం ఒక ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సామాజిక భద్రత పథకాల అమలులో ఇంకా పురోగతి తీసుకురావాలన్నారు. బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసి అన్ని ప్రభుత్వ పథకాల యూనిట్లు గ్రౌండింగ్ చేయాలన్నారు. ప్రాధాన్య రంగం కింద విద్యా రుణాలను పెంచాలని సూచించారు. ఈ సం దర్భంగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.12,835.58 కోట్లతో రూపొందించిన రుణ ప్రణాళికను విడుదల చేశారు. సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం గౌమతి, నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్, డీఆర్డీవో నాగిరెడ్డి, ఎల్డీఎం స్వామి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో రవాణా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

కేంద్రమంత్రి గడ్కరికి మంత్రి కోమటిరెడ్డి వినతి

నల్లగొండ, ఫిబ్రవరి 20: నల్లగొండలో రవాణా శిక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు పట్టణానికి బైపాస్ రోడ్డును మంజూరు చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి కేంద్ర మంత్రి గడ్కరీతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బైపాస్‌రోడ్డు నిర్మిస్తే నల్లగొండ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, రవాణా శిక్షణ కేంద్రంతో నిరుద్యోగులకు అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

A VI ANAND FANTASY
From the Director of

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అత్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30,1.30,6.30,7.30,9.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
ఎస్‌2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ

శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి

మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట
శ్రీ సాయిరాం - అచ్చంపేట
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - వనపర్తి

శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి

ఖమ్మం
కరీంనగర్
నిజామాబాద్
నల్గొండ
మెదక్
రంగారెడ్డి
మహబూబ్‌నగర్
రాయచూర్

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | BR హైటెక్ - మాదాపూర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట	PVR గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	స్టైమాల్ - సనత్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR అత్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్	సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల
శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్ | SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు | సాయిపూజ 70ఎంఎం - సూరారం | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR అత్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్	సుధా - శాలిబండ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	సినిమాస్ - బాలానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	సినిమాస్ - చందానగర్	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	లక్ష్మీనరసింహ - మియాపూర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకటరామ - వరంగల్	మల్టిప్లెక్స్ - గద్వాల్	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	యాదగిరి ఎ/సి - గజ్వేల్	రామకృష్ణ ఎ/సి - తొర్రూర్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
ప్రతిమ - కరీంనగర్	పార్థసారథి - కల్వకుర్తి	శ్రీయా డీలక్స్ - కామారెడ్డి	బాలాజీ 70 - సత్తుపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	సూర్య క.మం. - నెక్కొండ
శివ 70ఎంఎం - కరీంనగర్	విజయభాస్కర్ - భద్రాచలం	ఊర్వశి 70 - గోదావరిఖని	స్వర్ణ క.మం - జనగాం	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	సీతారామ - సంగారెడ్డి
తిరుమల ఎ/సి - నల్గొండ	శాంతి 70 ఎ/సి - పాల్వంచ	సాయిబాబా 70 - షాద్‌నగర్	కాకతీయ 70 - పరకాల	ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి	ఆనంద్ 70 - దేవరుద్ర
శ్రీనివాస - మహబూబ్‌నగర్	లక్ష్మి 70 - మహబూబాబాద్	లక్ష్మి 70ఎంఎం - తాండూర్	నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల	రాఘవేంద్ర 70 - జిన్నారం	పూర్ణిమ - రాయచూర్
నటరాజ్ 70 - ఆదిలాబాద్	పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్	మహేశ్వరి - జహీరాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల	వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్	విక్టరీ 70 - మిర్యాలగూడ
సురజ్ 70 - రాయచూర్	సీతారామ 70 - ఇల్లందు	మహేశ్వరి - సదాశివపేట	వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి	కమల 70ఎంఎం - భైంసా	వసుంధర 70 - భువనగిరి
అశోక్ 70 - హన్మకొండ	వెంకటేశ్వర - వలిగొండ	శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట	శివసాయి 70 ఎ/సి - విజా	మహానంద్ - లక్సెట్టిపేట	మరియు మీ అభిమాన థియేటర్లలో
		సీతారామ - మణుగూరు			

SRI VIJAYA FILMS


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి

రంగస్థల నటుడు లేఖానందస్వామి మృతి

● నల్లగొండ జిల్లాకేంద్రంలో కవులు, రచయితల కన్నీటి వీడ్కోలు



లేఖానందస్వామి(ఫైల్)

నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 20: రంగస్థల నటుడు, కవి, రచయిత లింగబోయిన లేఖానంద స్వామి(67) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్న పేట గ్రామంలో 1957లో జన్మించిన లేఖానందస్వామి తెలుగు, చరిత్ర, సామాజిక శాస్త్రాలతోపాటు ఎడ్యుకేషన్ ఇన్ మాస్టర్ డిగ్రీ పూర్తిచేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 'భిక్షుకుంట్ల సామాజిక జీవనం' అనే అంశంపై ఎంఫిల్ పూర్తి చేశారు. పౌరాణిక, జానపద, సాంఘిక, చారిత్రక నాటకాల్లో సుమారు 50కిపైగా వివిధ పాత్రలు పోషించారు. 2006లో జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకు న్నారు. రాఘవేంద్ర బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆయనకు సోమవారం రాత్రి గుండెపోటు రావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. జిల్లా కేంద్రంలో లేఖానందస్వామి అంత్యక్రియలు జరిగాయి. లేఖానందస్వామికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అంత్యక్రియల్లో పెరుమాళ్ల ఆనంద్, డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, బెల్లి యాదయ్య, మేరెడ్డి యాదగిరిరెడ్డి, ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పాతగుట్టలో శాస్త్రోక్తంగా ధ్వజారోహణం



పాతగుట్టలో అలంకారసేవను, ధ్వజ పతాకాన్ని తిరువీధుల్లో ఊరేగిస్తున్న అర్చకులు, పాల్గొన్న అధికారులు

- వేడుకగా బ్రహ్మోత్సవ సంబురం
- భేరీపూజ..దేవతాహ్వాన పర్వాలు
- 22 రోజుల్లో రూ.1.77కోట్ల హుండీ ఆదాయం

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి 20: యాదగిరిగుట్ట అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బ్రహ్మోత్సవ సంబరం నెలకొంది. బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం ధ్వజారోహణం, దేవతాహ్వానం,హోమ పూజలు, రుత్వికబృందం వేద పఠనాలతో పాతగుట్ట ఆలయ సన్నిధి ఆధ్యాత్మికతను సంతరించుకుంది. ప్రధానాలయ మండపంలో గరుడాళ్వార్ల చిత్రపటం వద్ద పట్టువస్త్రాలు, వజ్రవైడూర్యాలు, బంగారు, ముత్యాల ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. గరుత్మంతుడి పటాన్ని శ్వేత ధ్వజ పతాకంపై చిత్రించిన అర్చకస్వాములు వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ గరుడ పతాకాన్ని ధ్వజ స్తంభంపైకి ఆరోహణ చేశారు. ఇంద్ర, యమ, వరుణ, కుబేరాది గణాలను ఆవాహన చేసి గరుడ మూలమంత్రంతో గరుడ ప్రసాదానికి ప్రత్యేక పూజలు చేసి గరుత్మంతుడిని ఆహ్వానించడానికి గరుడ ముద్దలను ఎగురవేశారు. ప్రధానాలయంలోని యాగశాలలో మూల మంత్ర, మూర్తిమంత్ర పఠనాలతో హోమ పూజలు కొనసాగాయి.మహోత్సవ కైంకర్యాలను దేవస్థాన ప్రధానార్చకులు నల్లన్‌థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు,అర్చకబృందం నిర్వహించగా, ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, ఈవో రామకృష్ణారావు,ఏఈవో గజ్వేల్ రమేశ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు అష్టదిక్పాలకులను ఆహ్వానించడానికి మంగళవారం రాత్రి భేరిపూజ, దేవతాహ్వాన పర్వాలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. ప్రధానాలయ మండపంలో జరిగిన ఈ విశేష వేడుకలో అష్టదిక్పాలకులకు ఆహ్వానం పలుకుతూ సప్త స్వరాలు,ఇష్టవాయిద్యాలను శ్రవణానందంగా వాయించారు.

నేటి నుంచి అలంకార సేవలు

స్వామివారి వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు నుంచి అలంకార సేవలు నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు, అర్చకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. బుధవారం ఉదయం సింహవాహన సేవ, రాత్రికి అశ్వవాహన సేవలో ఆలయ తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.

లక్ష్మీనృసింహుడికి ఏకాదశి లక్షపుష్పార్చనలు

గుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో మంగళవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని లక్షపుష్పార్చన, క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి స్వర్ణ సింహాసనంపై అధిష్ఠింపజేశారు. స్వామి, అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో అర్చకబృందం, వేదపండితులు వివిధ రకాల పుష్పాలతో లక్షపుష్పార్చనలు నిర్వహించారు. అష్టభుజి ప్రాకార మండపంలో హోమం, నిత్య తిరుకల్యాణం, కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద, శివాలయం, పాతగుట్ట ఆలయంలో కొలువైన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి నాగవల్లీదళార్చనలు నిర్వహించారు. శివాలయంలో నిరామలింగేశ్వర స్వామికి, స్ఫటికమూర్తులకు నిత్యార్చనలు, యాగశాలలో రుద్రహవన పూజలు కొనసాగాయి.



గరుడ ముద్దలను ఎగురవేస్తున్న అర్చకస్వాములు

22 రోజుల్లో రూ.1.77కోట్ల హుండీ ఆదాయం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఖజానాకు 22రోజుల్లో రూ.1.77కోట్ల ఆదాయం సమకూరింది. భక్తులు స్వామికి హుండీల్లో సమర్పించిన మొక్కు కానుకలను మంగళవారం కొండకింద సత్యనారాయణస్వామి వ్రతమండపం రెండో హాల్‌లో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, ఈవో రామకృష్ణారావు పర్యవేక్షణలో సిబ్బంది నిర్వహించారు. గత నెల 29వ తేదీ నుంచి ఈ నెల 19వ తేదీ వరకు యాదగిరిక్షేత్రాన్ని సందర్శించిన భక్తులు హుండీల్లో సమర్పించిన మొక్కు కానుకలను సిబ్బంది లెక్కించారు. లక్ష్మీనృసింహుడికి 22రోజుల్లో రూ.1,77,99,734 కరెన్సీ, 99గ్రాముల మిశ్రమ బంగారం, 4.170కిలోల మిశ్రమ వెండి ఆలయ ఖజానాకు సమకూరినట్టు వారు తెలిపారు. విదేశీ కరెన్సీ రూపంలో 397 అమెరికా డాలర్లు, 70 ఆస్ట్రేలియా డాలర్లు, 20 కువైట్ దినార్లు, 5 ఇంగ్లాండ్ పౌండ్స్, 20 యూఏఈ దిర్హామ్స్, ఒకటి మలేషియా రింగెట్, 5 ఖతార్ రియాల్స్, 50 న్యూజిల్యాండ్ డాలర్లు, 10 నేపాల్ రూపీస్ ఆలయ ఖజానాలో జమ చేసినట్టు తెలిపారు.



చెర్వుగట్టుపై ఘనంగా దోపోత్సవం



దోపోత్సవ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న సిబ్బంది

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున దోపోత్సవం నిర్వహించారు. అశ్వవాహనంపై పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను ప్రతిష్ఠింపజేసి, ఆలయవీధుల్లో కల్యాణమంటపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం సంప్రదాయాలను అనుసరిస్తూ దోపోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి విశేష ఉత్సవాల్లో ఒకటైన దోపోత్సవ విశిష్టతను, వృత్తాంతాన్ని ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ భక్తులకు వివరించారు. అనంతరం ఉదయం అష్టోత్తర శత కలశాలతో స్వామివారికి అర్చకులు శ్రీకాంత్‌శర్మ, సతీశ్ శర్మ, సురేశ్ శర్మ, నాగఫణిశర్మలు అభిషేకం సూర్యనమస్కారాలు, దీక్షా హోమాలు, బలిహరణ మహాపూర్ణాహుతి నిర్వహించారు. స్వామి వారి ఉత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ ఆరోహణం చేసిన ధ్వజాన్ని అవరోహణ చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య త్రిశూల స్నానం, వసంతోత్సవం నిర్వహించారు. అనంతరం ఉత్సవ పూజాక్రతువుల్లో పాల్గొన్న వారికి పండిత సన్మానంచేశారు. రాత్రి పుష్పోత్సవం, ఏకాంత సేవలను నిర్వహించారు. వేడుకలో దేవస్థాన ఈవో సిరికొండ నవీన్‌కుమార్, ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరెడ్డి, సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, వల్లూరి శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వంశీ, రాజయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

గోపలాయపల్లి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి.ప్రతీ ఏటా చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల ముగింపు దశలో ఈ ఆలయంలో ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీ. పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం 10 రోజుల పాటు భక్తులను ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదిశేష పడగ నీడన స్వయంభుగా వెలిసిన స్వామి వారి ప్రధానాలయంతో పాటు కొండపై గలఇతర ఉపాలయాలు,ఆంజనేయ స్వామి, మూలస్వామి గుట్ట,రామలింగేశ్వర స్వామి ఆలయాలను తీరొక్క పుష్పాలు, విద్యుత్ కాంతుల దీపాలతో అలంకరించారు.



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు



కొండపై ఆదిశేషుని పడగ నీడలో స్వయంభువుగా

ఉత్సవ విశేషాలు: ఉత్సవాలకు విష్ణుసహస్ర నామ పారాయణంతో శ్రీకారం చుట్టారు. 21న ద్రావిడ ప్ర బంధ పారాయణం, 22న పరమపదోత్సవం, 23న ధ్వజారోహణం, గరుడముద్ద, చాత్మర అంకురార్పణ, దేవతాహ్వానం, 24న స్వామివారి తిరుకల్యాణోత్సవం, హోమం, బలిహరణ, 25న గరుడ సేవ, 26న హనుమంతసేవ, 27న గోపలాయపల్లి పురవీధుల్లో గ్రామోత్సవం, గుట్టపై రథోత్సవం, 28న చక్ర తీర్థం, దోపోత్సవం, 29న శతకలశాభిషేకం, ధ్వజపట ఉద్వాసన, ఏకాంత, పవళింపు సేవలతో ఉత్సవాలు పరిసమాప్తి అవుతాయి. కాగా ఈ ఉత్సవాల్లో స్వామివారి తిరుకల్యాణోత్సవం, రథోత్సవం, దోపోత్సవానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారు. హైదరాబాద్ నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం



స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అసౌర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. తాగునీటితో పాటు ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నాం. దాతల సహకారం తో అన్నదానం చేస్తున్నాం. దేవస్థాన అభివృద్ధికి భక్తులు ఇతోధికంగా ఆర్థిక, హార్థిక సాయమందించాలి. కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించి తరించాలి.

\- కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, అనువంశిక ధర్మకర్త,

రేపటి నుంచి బుజిలాపురంలో బ్రహ్మోత్సవాలు

మోత్కూరు, ఫిబ్రవరి 20: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బుజిలాపురం గ్రామంలో ఈ నెల 22 నుంచి 25 వరకు శ్రీలక్ష్మీనర్సింహస్వామి, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు. బుజిలాపురం గుట్టపై వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి, గ్రామంలో వెలిసిన శ్రీవెంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు ఒకే రోజు జరగడం ఇక్కడ ప్రత్యేకత. కల్యాణోత్సవాలకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆహ్వానించామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో గరిడేపల్లి ఎస్‌ఐకి గాయాలు

● పెన్‌పహాడ్ మండలంలో అదుపు తప్పిన కారు

● మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలింపు

● సూర్యాపేట జిల్లాలో ఘటన

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 20: సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో కారు అదుపు తప్పి గరిడేపల్లి ఎస్‌ఐకి గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సోమవారం రాత్రి గడ్డిపల్లిలోని అరవింద మాత జ్ఞానమందిర 52వ వార్షిక ఉత్సవాల సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే కబడ్డీ పోటీలను ప్రారంభించేందుకు రాగా గరిడేపల్లి ఎస్‌ఐ ఈటె సైదులు అక్కడికి వెళ్లారు. ప్రారంభోత్సవం అనంతరం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. విధులు ముగించుకుని మంగళవారం తెల్లవారుజామున తన ఇంటికి కారులో సూర్యాపేటకు బయలుదేరారు. పెన్‌పహాడ్ మండలం సింగారెడ్డిపాలెం గ్రామ శివారులో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో స్పృహ కోల్పోయిన ఎస్‌ఐ సైదులును స్థానికులు చూసి 108కు సమాచారమిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స అనంతరం సైదులను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఎస్‌ఐ ఎడమ చేయి విరిగినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఎలాంటి ఫిర్యాదు రానందున కేసు నమోదు చేయలేదని పెన్‌పహాడ్ ఎస్‌ఐ రవీందర్ తెలిపారు. ఉదయం సమయంలో మంచు కురుస్తుండటంతో మూలమలుపులో ప్రమాదవశాత్తు వాహనం అదుపు తప్పిందని ఎస్‌ఐ తెలిపారు.





ప్రమాదంలో దెబ్బతిన్న కారు, గాయపడిన ఎస్‌ఐ సైదులు

ఏసీబీ చిక్కిన పంచాయతీరాజ్ ఏఈ

● రూ.5వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

● సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ డీఈ కార్యాలయంలో ఘటన



హుజూర్‌నగర్ పంచాయతీరాజ్ డీఈ కార్యాలయంలో నల్లగొండ జిల్లా ఏసీబీ డీఎస్పీ ఎన్‌వీ శ్రీనివాసరావు



పట్టుబడిన రంగరాజు

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 20: విద్యుత్ వీధిలైట్లు ఏర్పాటుచేసిన కాంట్రాక్టర్ నుంచి రూ.5వేలు లంచం తీసుకుంటూ పంచాయతీరాజ్ ఏఈ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులకు చిక్కాడు. మంగళవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పంచాయతీరాజ్ డీఈ కార్యాలయంలో ఈ సంఘటన జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏసీబీ డీఎస్పీ ఎన్‌వీ శ్రీనివాసరావు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మేళ్లచెర్వు మండలం శివబాలాజీతండా, దుబ్బతండా పరిధిలో రూ.1.98లక్షలతో తాజా మాజీ సర్పంచ్ కుమారుడు, కాంట్రాక్టర్ కృష్ణ విద్యుత్ వీధిలైట్లను ఏర్పాటుచేశారు. వీటిని ఎంబుక్‌లో నమోదు చేసేందుకు పంచాయతీరాజ్ ఏఈ రంగరాజును కోరగా, ఆయన రూ.5వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు మంగళవారం సాయంత్రం హుజూర్‌నగర్ పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయానికి వెళ్లి ఏఈ రంగరాజుకు రూ.5వేలు నగదు అందజేశాడు. అక్కడే ఉన్న ఏసీబీ డీఎస్పీ ఎన్‌వీ శ్రీనివాసరావు రంగరాజును అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో ఏఈ రంగరాజు బోరున విలపించాడు. ఏఈని విచారణ చేసిన అనంతరం ఏసీబీ కోర్టులో ప్రవేశపెడతామని డీఎస్పీ తెలిపారు. ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే తమకు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీఎస్పీ కోరారు. అవినీతి అధికారులు ఎంతటివారైనా ఉపేక్షించబోమన్నారు.

రసవత్తరంగా ఆలిండియా మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు

గరిడేపల్లి, ఫిబ్రవరి 20: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంగడ్డిపల్లి గ్రామంలో ఆలిండియా మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు రసవత్త రంగా కొనసాగుతున్నాయి. అరవింద ధ్యాన మందిర 52వ ఉత్సవాల్లో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి ప్రారంభమైన కబడ్డీ పోటీలు బుధవారంతో ముగియనుండగా, 13 జట్లు పాల్గొంటున్నా యి. మంగళవారం రాత్రి సౌత్ సెంట్రల్ రైల్వేస్ 37 పాయింట్ల తేడాతో కన్యాకుమారి జట్టుపై విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ 32 పాయింట్లతో మధురైపై విజయం సాధించింది. తెలంగాణ 29 పాయింట్లు సాధించగా హర్యానా 49 పాయింట్లు సాధించి 20 పాయింట్ల తేడాతో తెలంగాణపై పైచేయి సాధించింది. పూణెపై, బెంగళూర్ 10 పాయింట్ల తేడాతో విజయం సాధించగా, పశ్చిమబెంగాల్ 27 పాయింట్ల తేడాతో ఢిల్లీపై జయకేతనం ఎగురవేసింది.



తలపడుతున్న ఆంధ్రప్రదేశ్, మధురై జట్లు



జాబ్‌మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

ఉపాధి కల్పన అభినందనీయం: జానారెడ్డి

హాలియా, ఫిబ్రవరి 20 : గ్రామీణ ప్రాంతం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం ఏకే ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మంగళవారం హాలియా పెన్షనర్స్ భవనంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. మెగా జాబ్‌మేళాతో సాగర్ నియోజకవర్గంలోని 200 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించినందుకు అనిల్ కుమార్‌ను అభినందించారు. జాబ్‌మేళాకు నిరుద్యోగుల నుంచి విశేషస్పందన లభించింది. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, సాగర్ ఎడమ కాల్వ మాజీ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, సీనియర్ నాయకులు రావుల చినభిక్షం యాదవ్, రావుల రాంబాబు, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గౌని సుధారాణిరాజార మేష్‌యాదవ్, చవ్వా బ్రహ్మానందరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, శంకర్‌నాయక్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అనుకూలంగా బస్సులు నడపాలి



విద్యార్థులతో కలిసి రాస్తారోకో చేస్తున్న నాయకులు

చండూరు రూరల్, ఫిబ్రవరి 20 : విద్యార్థుల సమయానికి అనుకూలంగా ఆర్టీసీ సర్వీసులు సంఖ్య పెంచి నడపాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు లెనిన్, గడ్డం నవీన్ కోరారు. మంగళవారం చండూరు మండలం కొండాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి నిత్యం పాఠశాలలకు బయలుదేరే సమయంలో ఉదయం 8.30 నుంచి 11.30 వరకు ఒక్క బస్సు కూడా ఈ మార్గంలో నడపలేదని, దీంతో ఎండలో విద్యార్థులు కాలినడకన పాఠశాలలకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల సమయానికి అనుకూలంగా ఆర్టీసీ బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ప్రశాంతత



క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి

మర్రిగూడ, ఫిబ్రవరి 20 : క్రీడలతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూర శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో అందించిన క్రీడా సామగ్రిని యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలపై వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కిట్లు ఉపయోగపడతాయన్నారు. 20 గ్రామపంచాయతీల యువకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విష్ణు, రైతుబంధు అధ్యక్షుడు బీ రామకృష్ణ, దళిత కమిటీ సభ్యుడు లపంగి నర్సింహ, మమత గోపాల్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, కొలుకులపల్లి యాదయ్య, చెరుకు శ్రీరాములు, పందుల పాండు, పందుల కృష్ణ, గంట కృష్ణ ఉన్నారు.

శ్మశానవాటిక పనులను త్వరగా పూర్తి చేయాలి



పీహెచ్‌సీ భవన పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ ముత్తిలింగం

కట్టంగూరు, ఫిబ్రవరి 20 : మండలంలో పెండింగ్‌లోని శ్మశానవాటిక పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ జెల్లా ముత్తిలింగం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్మశానవాటిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన భవన పనులను ఎంపీడీవో పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావుతో కలిసి ఆయన పరిశీలించి, మాట్లాడారు. వారం రోజుల్లో పీహెచ్‌సీ భవనం పూర్తవుతుందని దీంతో మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీవో అబ్రహం, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కబడ్డీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



కబడ్డీ క్లబ్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ నర్సింహులు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 20 : కబడ్డీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ నర్సింహులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కర్తయ్య అన్నారు. మంగళవారం అంగడిపేట ఆర్అండ్ఆర్ కాలనీలో బీఆర్ అంబేడ్కర్ కబడ్డీ క్లబ్‌ను ప్రారంభించి, మాట్లాడారు. కబడ్డీపై ఆసక్తి గల మండల పరిసర ప్రాంత విద్యార్థులు క్లబ్‌లో చేరి ఉన్నతస్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కళాచారి, ఉపాధ్యక్షుడు పగిడిమర్రి రవి, కార్యదర్శి మదారి గణేష్, కోశాధికారి తాళ్ల అంజిబాబు, నిమ్మల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వైభవంగా వార్షికోత్సవాలు







హాలియాలో వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు, అడవిదేవులపల్లిలోని మహిషాసురమర్దిని ఆలయం, అమ్మవారు మూలవిరాట్

హాలియా, ఫిబ్రవరి 20 : హాలియా పట్టణంలోని పోతులూరి శివవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 19వ వార్షికోత్సవంలో భాగంగా స్వామి వారి కల్యాణాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాతసేవ, గణపతి పూజ, మూల విరాట్‌లకు పంచసూక్త పారాయణంతో పంచామృతాభిషేకం, విష్ణుసహస్రనామ పారాయణం, కల్యాణమూర్తులకు అభిషేకం, బిందె తీర్థం, ఎదుర్కోళ్ల కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో కోలాటాలు, డప్పు వాయిద్యాల మధ్య స్వామి వారి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చెన్నోజు మోహనాచారి, ఉపాధ్యక్షుడు నారోజు సత్తయ్యాచారి, కలకుంట్ల కోటాచారి, మేలోజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు బొడ్డుపల్లి శంకరాచారి, చేపూరి కొండల్, వెంకటాచారి, అంజనేయచారి, వెంకటాచారి, యల్లయ్యాచారి, మురళిచారి, శివకుమార్‌చారి, గౌరవ అధ్యక్షుడు పురుషోత్తంచారి, నారాయణచారి, రాంచందర్, శంభయ్యచారి, సాగారాచారి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలోని ఆనంద్‌నగర్‌లో

నల్లగొండ కల్చరల్ : జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డు ఆనంద్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు కారంపూడి వెంకటరఘునందనచార్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేకపూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మారం గోపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి యాదా వాసుదేవులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 22, 23 తేదీల్లో విశేష పూజలతో పాటు స్వామి వారి ఎదుర్కోళ్ల కార్యక్రమాలు ఉంటాయని, 24న కల్యాణం నిర్వహిస్తామన్నారు.

కట్టంగూరులో

కట్టంగూరు : మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, కమిటీ సభ్యులు మీలా వేణుమాధవ్, కోమటి భాస్కర్, ఇల్లెందుల గోపి, ఓరుగంటి రమేష్, బండారు అరుణ్, గండు వెంకన్న, రెడ్డిపల్లి సైదులు, చెరుకు వెంకన్న, బత్తిని సత్తయ్య, అంజయ్య, సంధ్య, కడారు కృష్ణవేణి, కొంపెల్లి మంగమ్మ, దోరేపల్లి పద్మ ఉన్నారు.

అడవిదేవులపల్లిలో

అడవిదేవులపల్లి: మండలకేంద్రంలోని స్వయంభూ మహిషాసురమర్దిని ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే వార్షికోత్సవాల్లో ఆలయ అర్చకులు వెల్లటూరి జగన్మోహన్‌శర్మ, వెల్లటూరి రామ్మోహన్‌శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యహవాచనం, రక్షాబంధనం, దీక్షాధారణ, అఖండ దీపస్థాపన, అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తుహోమం, నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. 21న రుద్రాభిషేకం, ప్రధాన కలశస్థాపన, చండీసప్తశతి పారాయణ, రుద్రహోమం, అమ్మవారి గ్రామోత్సవం, నీరాజన మంత్రపుష్పం, 22న గణపతిపూజ, శాంతి కుంభాభిషేకం, రుద్రహోమం, దుర్గాసూక్త, శ్రీసూక్త హోమం, నవగ్రహ హోమం, మహాపూర్ణాహుతి వంటి పూజలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరుకానున్నందున ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

రేపటి నుంచి పగిడిమర్రిలో

కనగల్: మండలంలోని పగిడిమర్రి గ్రామ సీతారామలక్ష్మణ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, రేణుకా ఎల్లమ్మ ఆలయాల బ్రహ్మోత్సవాలు ఈ నెల 22 నుంచి 26 వరకు జరుగుతాయని మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, ఎంపీటీసీ ఎర్రమాద యశోదమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు గోలి జగాల్‌రెడ్డి, సుంకిరెడ్డి క్రిష్టారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 తేదీన విఘ్నేశ్వర పూజ, రుద్రాభిషేకం, మూలవిగ్రహాలకు అభిషేకం, అంకురార్పణ,23న జమదగ్నిరేణుకాఎల్లమ్మ కల్యాణం, బోనాలు, అర్చనలు 24న సీతారామచంద్ర స్వామి కల్యాణం, వీరబ్రహ్మేంద్రస్వామి హోమం, గణపతి పూజ, 25న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం, సాయంత్రం రథోత్సవం, 26న అగ్నిగుండాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే



సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

నేరేడుగొమ్ము, ఫిబ్రవరి 20 : ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పలుగుతండా, తిమ్మాపురం, నేరేడుగొమ్ము, కొత్తపల్లి, పెద్దమునిగల్ గ్రామాల్లో సీసీరోడ్లు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఎస్ఎల్‌బీసీ, నక్కలగండి, డిండి ప్రాజెక్టుల పనులు నిలిచిపోయాయని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తుచేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతామన్నారు. గువ్వలగుట్టలో నీటి సమస్య ఉందని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, నేరేడుగొమ్ము మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, పాపనాయక్, బిక్కునాయక్, యుగేందర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, బస్వరెడ్డి, సురేందర్, సోమానినాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

13 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంసీజ్

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 20 : మండలంలోని ఆలగడప గ్రామంలో ఓ ఇంట్లో నిల్వ చేసిన 13 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సివిల్‌సప్లయ్ అధికారులు మంగళవారం సీజ్‌చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆర్ఐ సురేందర్ సింగ్ తెలిపారు. ఆలగడపలోని జిల్లా భిక్షం ఇంట్లో పీడీఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు అందిన సమాచారం మేరకు రూరల్ పోలీసులతో కలిసి తనిఖీలు నిర్వహించామన్నారు. నిందితుడు భిక్షం కొంతకాలంగా పీడీఎస్ బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కిలో రూ.15 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. భిక్షం ఇంట్లో 23 బస్తాల్లో నిల్వఉన్న సుమారు 13క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్‌చేసి నిందితుడిపై 6-ఏ కింద కేసునమోదు చేసినట్లు ఆర్ఐ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 20 : అక్రమంగా తరలిస్తున్న గోవులను మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామశివారులో రూరల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపిన వివరాల మేరకు కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తుండగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని గుర్తించి, పట్టుకున్నామన్నారు. వాహనంలోని వ్యక్తి మహ్మద్ ఫయిమ్‌ను విచారించగా సూర్యాపేట జిల్లా కోదాడ పశువుల సంతలో సోమవారం కొనుగోలు చేసిన రెండు ఆవులు, 8 కోడెదూడలను నాగర్‌కర్నూల్‌జిల్లా అచ్చంపేటకు తరలిస్తున్నట్లు అంగీకరించాడు. సంతలో జారీచేసిన రహదారి రశీదులను పరిశీలించగా గోవులకు సంబంధించిన వివరాలు లేకపోవడంతో అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి ఫయిమ్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గోవులను నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి సమీపంలోని వెల్దండ గోశాలకు తరలించి కేసుదర్యాప్తు చేస్తున్నామన్నారు.

గుండెపోటుతో వివాహిత మృతి

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 20: పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గుజ్జుల పద్మ(40) అనే మహిళ గుండెపోటుతో మృతిచెందింది. బాధితకుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు మాడ్గులపల్లి మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన పద్మ గర్భసంచి సమస్యతో చికిత్స కోసం 10రోజుల క్రితం డాక్టర్స్‌కాలనీలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరింది. శస్త్రచికిత్స పూర్తయి కోలుకోవడంతో మంగళవారం వైద్యులు డిచార్జీ చేశారు. ఇంటికి వెళ్లేందుకు ఆస్పత్రి నుంచి బయటకు వస్తూనే కుప్పకూలింది. గమనించిన ఆస్పత్రి వైద్యులు సీపీఆర్ చేయడంతో స్పృహలోకి వచ్చింది. వెంటనే స్థానికంగా ఉన్న గుండె సంబంధిత నిపుణులున్న ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్సపొందుతూ మృతిచెందింది. కాగా తన భార్య మృతిపై అనుమానం లేదని భర్త విజయ్‌రెడ్డి బంధువులకు నచ్చజెప్పి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లాడు.

దేవరకొండ బస్టాండ్‌లో చోరీ

దేవరకొండ, ఫిబ్రవరి 20: దేవరకొండ బస్టాండ్‌లో మహిళ ప్రయాణికురాలి బ్యాగులోని బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధితురాలు, సీఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండకు చెందిన కేశమోని యాదమ్మ చారకొండ నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు దేవరకొండ బస్టాండ్‌కు వచ్చింది. బస్సు ఎక్కిన అనంతరం యాదమ్మ బ్యాగును చూసుకోగా కత్తిరించి ఉంది. అందులోని రెండున్నర తులాల నెక్లెస్, అరతులం ఉంగరం కనిపించలేదు. దీంతో కన్నీరుమున్నీరుగా విలపించింది. తోటి ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగులు పోలీసులకు సమాచారం అందించారు. యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, బంగారం విలువ రూ.1.50 లక్షలకు పైగా ఉంటుందని సీఐ నర్సింహులు తెలిపారు.

ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 20: కళాశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దే గురువులు దేవుళ్లతో సమానమన్నారు. ఇక విద్యాలయాలు దేవుడి గుడితో సమానమన్నారు. విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి



ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 20: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల భిక్ష కాదని అది హక్కు అని అన్నారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడి బకాయిలను వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సెక్రటేరియట్, సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అల్లి సింధు, నగర కార్యదర్శి నాంపెల్లి మధు, నగర సంయుక్త కార్యదర్శి బండారు వేణు, జోనల్ ఇన్‌చార్జీలు శివాజీ, శ్రీనందిని, శంకర్, శివ, అనిత పాల్గొన్నారు.

హాలియాలో నల్లగొండ బ్లాక్ లెవల్ స్పోర్ట్ మీట్

హాలియా, ఫిబ్రవరి 20 : నల్లగొండ నెహ్రూ యువజన కేంద్రం బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌ను హాలియాలో మంగళవారం నిర్వహించారు. నిడమనూరుకు చెందిన ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో బాలుర, బాలికలకు అనుముల మండలం శ్రీకృష్ణ బీపీటీ కళాశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుర, బాలికలకు కబడ్డీ, 100 మీటర్స్ రన్నింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు రుద్రాక్ష నర్సింహ, షేక్‌యాదుల్లాలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి అఖిల్, కళాశాల ప్రిన్సిపాల్ కొండలు, శివ, హలీం, గొల్లపల్లి ప్రభాకర్, శ్రీనాథ్, రాజేష్, ఉదయ, హేమ, జన్ను, అనూష పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20: మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో మొబైల్ మెడికల్ యూనిట్ అనే ప్రాజెక్టు ద్వారా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య, కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పిలుపు మేరకు ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు వైద్యనిపుణుడు, రెడ్ క్రాస్ సంస్థ వైస్‌చైర్మన్ పుల్లారావు తెలిపారు. 60 ఏళ్లపైబడిన వృద్ధులకు కంటి సమస్యలతో పాటు, ఇతర ఆరోగ్య సమస్యలను పరిశీలించి ఔషధాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు ఎన్‌సీ రాములు, ఆకుల శశిధర్ రెడ్‌క్రాస్ సభ్యులు మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మందడి నర్సిరెడ్డి, సూరెడ్డి సరస్వతి, మహేశ్, సద్దాంలు పాల్గొన్నారు.

సంక్షిప్తం..

దేవరకొండ : దేవరకొండలో ఈ నెల 22న నిర్వహించనున్న సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆర్డీవో శ్రీరాములు తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో బంజారాసంఘ నాయకులు, నియోజకవర్గంలోని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులతో సమావేశం నిర్వహించారు.

దేవరకొండ: వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్నిసౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్‌లు అన్నారు. దేవరకొండలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో నాయకులు కావ్య, రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ పాల్గొన్నారు.

గట్టుప్పల్: తేరట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో వేసవిలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరామ్ దాతల సహకారంతో మట్టి కుండలను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో దాతలు పోలగోని చంద్రశేఖర్, పోలోజు శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: ఈకేవైసీ చేయకపోతే పీఎం కిసాన్ పథకం లబ్ధిపొందలేరని వ్యవసాయాధికారులు తెలిపారు. కొర్లపహాడ్ గ్రామంలో ఈకేవైసీ ప్రాముఖ్యాన్ని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ రామారావు, వ్యవసాయ అధికారి పురుషోత్తం, ఏఈవో బాలరాజు, వీరేష్, ఉమేష్ పాల్గొన్నారు.

హాలియా: విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకుని, అందుకు తగిన ప్రణాళిక తయారు చేసుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. హాలియాలోని వీఎస్ఆర్ పాఠశాలలో మోటివేషనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివర్ల వెంకటయ్య, ఉపాధ్యాయులు సునీల్‌కుమార్, సాయిరాంరెడ్డి, జానయ్య, సాయికుమార్, నాగయ్య, జ్యోతి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్యయాదవ్ అన్నారు. అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోడియానాయక్, వంగాల వెంకట్‌రెడ్డి, రామచంద్రునాయక్ పాల్గొన్నారు.

చింతపల్లి : దర్శకుడు రాంగోపాల్‌వర్మ నిర్మించిన వ్యూహం సినిమాకు ప్రభుత్వ అనుమతి ఇవ్వవద్దని జనసేన పార్టీ జిల్లా నాయకుడు జంగిటి శివ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు, వారిపై వ్యతిరేకంగా సినిమా రూపొందించారన్నారు. ఆయన వెంట శివ, ఉపేందర్, కోటి, క్రాంర కుమార్, సురేష్ తదితరులు ఉన్నారు.

దేవరకొండ: దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగ సంఘ భవనంలో ఈ నెల 21న సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు టీ నర్సింహ, అంకం చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు.



మేడారం జాతరకు వెళ్తున్న భక్తులు

జన జాతరకు వేళాయె..

తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం నుంచి ప్రారంభం కానుంది. రెండేళ్లకోసారి నాలుగు రోజుల పాటు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని దట్టమైన అరణ్యంలోని మేడారంలో జరిగే ఈ మహాజాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు.

గద్దెపైకి చేరిన జంపన్న

జాతర నేపథ్యంలో సమ్మక్క తనయుడు జంపన్న కన్నెపల్లి నుంచి మంగళవారం రాత్రి 8 గంటలకు జంపన్నవాగు ఒడ్డునున్న గద్దెకు చేరుకున్నారు. పోలెబోయిన వంశీయులు పూజారి సత్యం ఆధ్వర్యంలో పగిడె రూపంలో ఉన్న జంపన్నను గద్దెపై కొలువుదీర్చి పూజలు చేశారు.

నేడు గద్దెకు చేరనున్న సారలమ్మ

జాతర తొలిరోజున కన్నెపల్లి ఆడపడుచు సారలమ్మ గద్దెపైకి రానుంది. సారలమ్మ కొలువైన పల్లె కన్నెపల్లిలో బుధవారం ఉదయమే ప్రధాన పూజారి కాక సారయ్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆయనతో పాటు మిగతా పూజారులు ఆలయాన్ని శుద్ధి చేసి అలంకరిస్తారు. సాయంత్రం ఆలయంలో పూజారులు రహస్య పూజలు జరుపుతారు. ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది. సారయ్యకు పూనకం రావడంతో ఆలయం నుంచి మేడారంలో ఉన్న సమ్మక్క ఆలయానికి సారలమ్మ తీసుకువస్తారు. అదేవిధంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజు మేడారం బయలుదేరారు. ఆదివాసీలు కాలినడకన పగిడిద్దరాజును పడిగె రూపంలో తీసుకుని బుధవారం సాయంత్రానికి మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకుంటారు. ఇక పగిడిద్దరాజు తమ్ముడు గోవిందరాజులు కూడా బుధవారమే ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి బయలుదేరి, మేడారం చేరుకుంటారు.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-వరంగల్)